

# మనం

తూర్పు పశ్చిమ, కృష్ణ జిల్లాలు

బుధవారం 23- 04 - 2025

4 పేజీలు




# పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల జీవన పరిస్థితులు మెరుగుపరుస్తాం..



- నాదెండ్ల మనోహర్ పౌరసరపరాల శాఖ మంత్రి
- పోలవరం నియోజకవర్గంలో మంత్రి పర్యటన..
- నిర్వాసితులకు అంత్యోదయ అన్న యోజన కార్డులను అందజేత..

పోలవరం, ఏప్రియల్ , 22: ( మనం న్యూస్): పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు మెరుగైన జీవన పరిస్థితులు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అమలు చేస్తామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. మంగళవారం పోలవరం నియోజవర్గం ఏజెన్సీ మండలాలలో పర్యటించారు. బుట్టాయిగూడెం మండలం రెడ్డి గణపవరం లోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు అంత్యోదయ అన్న యోజన కార్డులను అందజేశారు. కాలనీలోని నిర్వాసితుల సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకమైన జాతీయ బహుళార్ధసాధక సాగునీటి ప్రాజెక్ట్ ఐన పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి తమ భూములు త్యాగంచేసిన ముప్పై ఐదు వేల మంది నిర్వాసితుల త్యాగాలను తమ ప్రభుత్వం ఎప్పటికీ మరచిపోదని, వారిని ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల పోలవరం పర్యటన సందర్భంగా నిర్వాసితుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, వాటిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి నిర్వాసితులకు పూర్తిస్థాయిలో న్యాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు. నిర్వాసితులకు ఆహార భద్రతాకీ అంత్యోదయ అన్నా యోజన కార్డులు అందజేసి వారికి ప్రతినెలా 35 కేజిల బియ్యన్ని ఉచితంగా అందిస్తున్నామన్నారు. నిర్వాసితుల కుటుంబాలలోని యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, ఇందుకోసం ప్రత్యేక సర్వేని నిర్వహిస్తామన్నారు.పునరావాస కాలనీలో రోడ్లు, డ్రైనేజీ,



తాగునీరు, విద్యా, వైద్యం తదితర మౌలిక సదుపాయాలు 6 నెలలోగా కల్పించాలని అధికారులను మంత్రి ఆదేశించారు కాలనీలలో ఎట్టి పరిస్థితులను త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు పోలవరం నియోజవర్గంలో రోడ్ల అభివృద్ధికి గత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే 27 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మరొక 20 కోట్ల రూపాయలు మంజూరు చేస్తామని మంత్రి చెప్పారు నిర్వాసితులకు నిబంధనల మేరకు పరిహారాన్ని పూర్తిస్థాయిలో అందిస్తామన్నారు రాష్ట్రంలో 4.64 కోట్ల రైసు కార్డు దారులకు ప్రతినెల బియ్యాన్ని అందిస్తామన్నారు.కొత్త రేషన్ కార్డులు జారీని త్వరలో చేపడుతామని మంత్రి చెప్పారు. కూటమి టమి ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా సమాన ప్రాధాన్యతిస్తుందని, రాష్ట్రంలో 63 లక్షల మందికి ప్రతినెల 2,700 కోట్ల రూపాయల పింఛన్లు అందిస్తున్నామన్నారు.రానున్న విద్యా సంవత్సరం నుండి తల్లికి వందనం పథకం ద్వారా కుటుంబంలో పథకం వర్తిస్తామని అన్నారు.పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ పేదల రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు. ఎప్పుడు లేని విధంగా రైతుల నుండి సేకరించిన ధాన్యానికి ఆరు నుండి 24 గంటల్లోగా వారి ఖాతాలకు కూటమి ప్రభుత్వం సొమ్ము జమ చేసిందన్నారు 18 సంవత్సరాలు వయసు నిండిన యువతకు, పెళ్లయిన వారికి కూడా ఆర్ఎన్ఆర్ ప్యాకేజీ అందించాలని నిర్వాసితుల విజ్ఞప్తిని పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి, జాయింట్ కలెక్టర్ పి. దాత్రి రెడ్డి, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్,ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఆర్డిఓ ఎంవి రమణ, జనసేన నాయకులు కొలికలపూడి గోవిందరాజు, కరాటం సాయి, గద్దమణుగు రవి తదితరులు పాల్గొన్నారు.

## పిఠాపురంలో 25న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటన,



గొల్లప్రోలు ఏప్రిల్ 22 మనం న్యూస్. జనసేన పార్టీ అధినేత రాష్ట్ర డిప్యూటీ సీఎం పిఠాపురం శాసనసభ్యుడు కొణిదెల పవన్ కళ్యాణ్ ఈనెల 25న శుక్రవారం పిఠాపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ పర్యటించి నియోజకవర్గ అభివృద్ధి రైతు సమస్యలు ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటారని ఆ పార్టీ వర్గాల నాయకులు జనసేన పార్టీ సీనియర్ నాయకుడు కురుమళ్ళ రాంబాబు బి ఎన్ రాజు పిల్లా శివశంకర్ బస్సా చిట్టిబాబు మామిడాల సూరిబాబు నియోజకవర్గ కోఆర్డినేటర్ మర్రెడ్డి శ్రీనివాసు తెలుగుదేశం పార్టీ నాయకుడు ప్రముఖ పారిశ్రామికవేత్త పేకేటి నాగేశ్వరరావు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు మాధురి విద్యాలయాల అధినేత కడారి తమ్మయ్య నాయుడు జనసేన పార్టీ నాయకుడు పర్ల రాజా కూటమి రాజకీయ వర్గాలనుండిప్రాథమిక సమాచారం

## కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ ను సత్కరించిన బిజెపి జిల్లా ట్రెజరర్ నానాజీ



అమలాపురం ఏప్రిల్ 22 మనం ప్రతినిధి : కేంద్ర ఉక్కు మరియు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ సోమవారం బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు స్వగృహానికి విచ్చేసారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ట్రెజరర్ గ్రంధి నానాజీ ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి వెంట బిజెపి పూర్వపు జిల్లా అధ్యక్షులు యాళ్ల దొరబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్, టిడిపి సీనియర్ నాయకులు గంధం పల్లంరాజు, బిజెపి పాలూరు సత్యానందం బిజెపి మట్ట సూరిబాబు అల్లాడ శరత్, రేవు శ్రీను, రాయపురెడ్డి రాజా, దున్నాల దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ గ్రామాల్లో పర్యటించిన రాష్ట మంత్రి నాదెండ్ల



గిరిజన సాంప్రదాయ నృత్యాలు, సంగీతాలతో స్వాగతం

### పలికిన గిరిజనులు..

జీలుగుమిల్లి ఏప్రిల్ 22 మనం ప్రతినిధి పోలవరం నియోజవర్గంలో రెండు రోజుల పర్యటన నిమిత్తం మంగళవారం రెడ్డి గణపవరం, రౌతుగూడెం గ్రామాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో పాల్గొన్న అనంతరం బర్రింకలపాడులో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు క్యాంపు కార్యాలయం ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రి నాదెండ్ల మనోహర్ కి గిరిజన ప్రజలు గిరిజన సాంప్రదాయ నృత్యాలు, సంగీతాలతో స్వాగతం పలికారు. వారి నాట్యానికి ముగ్ధుడైన మంత్రి వారి వద్ద నున్న కొమ్ములు ధరించి వారితో కలిసి మంత్రి నృత్యం చేశారు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రభుతులు కూడా గిరిజనుల ఆనందంలో పాలుపంచుకున్నారు. కార్యక్రమంలో ఉంగుటూరు శాసన సభ్యులు పత్సమట్ల ధర్మరాజు, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, ఆర్ టిసి జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, జనసేన నాయకులు కొటికలపూడి గోవిందరాజు, కరాటం సాయి, గడ్డమనుగు రవి, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్ కి దీటుగా ప్రభుత్వ స్కూల్ లు

ఎమ్మెల్యే సత్యానందరావు





రావులపాలెం ఏప్రిల్ 22 మనం న్యూస్. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా ప్రయివేటు స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలని ప్రభుత్వం కృషి చేసి నేడు ఆ విధంగా ముందుకు సాగుతోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం మండలం రావులపాడు గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన గ్రాడ్యుయేషన్ డే, ఎన్రోల్మెంట్ డ్రైవ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన వారిని అభినందించారు. విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అలాగే విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ప్రత్యేక ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉపకరణాలు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించేందుకు అందరూ కృషి చేయాలని ఎమ్మెల్యే సత్యానందరావు అన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్ ని కలిసిన చిర్ల



రావులపాలెం ఏప్రిల్ 22 మనం న్యూస్ఇటీవల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన చిర్ల జగ్గిరెడ్డి గారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిని తాడేపల్లి ఆయన స్వగృహం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి వారి ప్రతిమ అందజేసి ధన్యవాదాలు తెలియజేశారు.

## విద్యాసంవత్సరం నుంచి తల్లికి వందనం కింద రూ. 9,600 కోట్లు అందజేత..

త్వరలో అర్హులైన వారికి రేషన్ కార్డులు అందిస్తాం..



ఏలూరు ఏప్రిల్ 22 మనం బ్యూరో నిర్వాసిత కుటుంబాల్లో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేకజాబ్ మేళాలు నిర్వహిస్తామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. మంగళవారం రౌతుగూడెం నిర్వాసితులు కాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి అందించడంతోపాటు వారి జీవనానికి అవసరమైన రేషన్ కూడా అందిస్తున్నామన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు పరిశ్రమల ఏర్పాటుకు చేయూతనిస్తామన్నారు. ప్రాజెక్ట్ మూలంగా 379 గ్రామాలు ముంపుకు గురౌతున్నాయని ఇందుకోసం నిర్వాసితులకు రూ. 4,853 కోట్ల రూపాయలు పరిహారం అందించామన్నారు. ప్రాజెక్ట్ కోసం తమ భూములు త్యాగంచేసిన నిర్వాసితులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని స్పష్టం చేశారు. ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పూర్తి చిత్తశుద్ధితోఉన్నారన్నారు. నిర్వాసితుల కాలనీల్లో త్రాగునీరు, సిసి రోడ్లతోపాటు స్కూల్స్, అంగన్వాడీ, ఆసుపత్రులు, రేషన్ షాపులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జలజీవన్ మిషన్ కింద ప్రతి కుటుంబానికి కుళాయి కనెక్షన్ ఇస్తామన్నారు. అంత్యోధయ అన్నయోజన కార్డులు అందించేందుకు సర్వే చేపట్టగా 10 వేల కుటుంబాలు ఉండగా ఇంతవరకు 3 వేల కుటుంబాలకు అందించడం జరుగుతుందన్నారు. అర్హులైన వారికి, కొత్తగా వివాహమైన వారికి త్వరలో రేషన్ కార్డులు అందిస్తామన్నారు. ఈనెలాఖరుకు ఈకెవైసి ప్రక్రియ పూర్తవుతుందని ఆపిదప కొత్తరేషన్ కార్డుల జారీకి తగు చర్యలు తీసుకుంటామన్నారు. కాలనీల్లో 5 సంవత్సరాలు దాటి పాడైన ఇళ్లకు మరమ్మతులు చేపట్టేందుకు సర్వేచేసి వివరాలు ప్రతిపాధిస్తే మరమ్మతులకు చర్యలు తీసుకుంటామన్నారు. త్రాగునీటి సమస్యవున్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. సంక్షేమం తోపాటు అభివృద్ధికూడా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతినెలా ఎన్ టిఆర్ భరోసా కింద రూ. 2,700 కోట్ల రూపాయలు 63 లక్షల మందికి పెన్షన్లుగా అందిస్తున్నామన్నారు. అదే విధంగా రానున్న విద్యాసంవత్సరం నుంచి తల్లికి వందనం కింద రూ. 9,600 కోట్లు అందించనున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం పథకంకు పోషకాలతో కూడిన నాణ్యమైన బియ్యాన్ని అందించనున్నట్లు తెలిపారు. దీపం పథకం కింద గ్యాస్ సిలిండర్ తీసుకున్న లబ్దిదారులకు 48 గంటలలోపుగానే వారి ఖాతాలకు సొమ్ము జమచేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమీషనర్ సౌరబ్ గౌర్, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, ఐటిడిఏ పివో రాములు నాయక్, ఉంగుటూరు శాసన సభ్యులు పత్సమట్ల ధర్మరాజు, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, ఆర్ టిసి జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఆర్డిఓ ఎం.వి. రమణ, తహశీల్దారు అచ్యుత్, జనసేన నాయకులు కొటికలపూడి గోవిందరాజు, కరాటం సాయి, గడ్డమనుగు రవి, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

మనం

బుధవారం 23 - 04 - 2025

## "ప్రపంచ ధరిత్రీ దినోత్సవం" పై అవగాహన సదస్సు



మైలవరం ఏప్రిల్ 22 మనం న్యూస్:స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో "వరల్డ్ ఎర్త్ డే" సందర్భంగా ప్రకృతి - ఎన్విరాన్మెంట్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ కె.అప్పారావు హాజరై విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి పలు రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మన భవిష్యత్తును సంరక్షించాలంటే ప్రకృతి పరిరక్షణ ఎంతో అవసరం. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణాన్ని రక్షించాలి అని, ఈ తరహా కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో పర్యావరణ సంబంధిత అవగాహన పెరిగి, వారిలో బాధ్యతాభావం పెరుగుతుందని మరియు క్యాంపస్ పరిసరాల్లో దాదాపు 200 మొక్కలు నాటినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి క్లబ్ కో ఆర్డినేటర్స్ షాహిదా నీలోఫర్, .వి.భాగ్యలక్ష్మి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బంగారం ధర ఆల్ టైం

## రికార్డు బ్రేక్ :తులం రూ. లక్ష పై బడి పెరిగిన బంగారం ధర

**100 సం..లో 5వేల రెట్లు పైబడి పెరిగిన బంగారం ధరలు**

**1925-2025 వరకు బంగారం ధరలు పెరిగిన విధం ఇలా...**



పాలకొల్లు, ఏప్రిల్ 22,మనం ప్రతినిధి :1925 నుండి 2025 వరకు 100 సంవత్సరాలలో 10 గ్రాముల బంగారం మార్కెట్ ధరలు పెరిగిన క్రమం ఇలావున్నాయి. 1925.-18.75,1926.-18.43,1927.-18.37,1928.-18.37,1929.-18.43,1930.-18.05,1931.-18.18,1932.-23.06,1933.-25.05,1934.-28.81,1935.-30.81,1936.-29.81,1937.-30.18,1938.-29.93,1939.-31.75,1940.-36.05,1941.-37.43,1942-44.05,1943.-51.05,1944.-52.93,1945.-62.00,1946.-83.87,1947.-88.62,1948-95.87,1949.-96.18,1950-97.18,1951.-98.00,1952-76.81,1953-73.00,1954-77.00,1955-79.00,1956-90.00,1957-90.00,1958-95.00,1959-102.00,'1960-111.00,1961-119.00,1962-119.00,1963-97.00,1964.-63.00,1965-.72.00,1966-84.00,1967-102.00,1968.-162.00,1969-.176.00,1970-184.00,1971-193.00,1972-202.00,1973-278.00,1974-506.00,1975.-540.00,1976-572.00,1977-576.00,1978-685.00,1979- 937.00,1980-1330.00,1981-1700.00,1982-1645.00,1983-1800.00,1984-1970.00,1985-2130.00,1986-2140.00,1987-2570.00,1988-3130.00,1989-3140.00,1990-3200.00,1991-3466.00,1992.-4334.00,1993-4140.00,1994-4598.00,1995-4680.00,1996-5160.00,1997-4725.00,1998-4045.00,1999-4680.00,2000-4400.00,2001-4300.00,2002-5000.00,2003-5600.00,2004.-5850.00,2005-7000.00,2006.-8400.00,2007.-10800.00,2008-12500.00,2009-14500.00,

2010.-18500.00,2011- 26400.00,2012-29500.00,2013.-29600.00,2014-28734.00,2015.-26845.00,

2016-29560.00,2017-29920.00,2018.-31730.00,

2019.-36080.00,2020- 48480.00,2021-50000.00

2022-53000.00,2023- 60000.00,2024-80,000.00,2025- 1,02,160.00 కు పై బడి చేరు కుంది.పై బంగారం ధరలు చూస్తే 1925లో 10గ్రాములు రు. 18.75 ఇపుడైతే 2025లో 10గ్రాములు రు. 1,02,160/-కు చేరింది. అంటే గత 100 ఏళ్ళ లో బంగారం ధరలు ఏకంగా 5వేల రెట్లు పైబడి అంటే భూముల ధరలు కంటే ఎక్కువ గా వేగం గా పెరిగాయని చెప్పొచ్చు.బంగారం పెరగటానికి కారణం ట్రంప్ సుంకాలు, అలాగే షేర్స్ ధరలు పడిపోవడం తో బంగారం పైన పెట్టుబడి సురక్షతం అని బావించిన ప్రజలు ఎక్కువ గా పెట్టుబడి బంగారం పై పెట్టడం తో డిమాండ్ పెరిగి ధరలు పెరగటానికి కారణం అని మార్కెట్ పరిశీలకులు చెబుతున్నారు.దీంన్ని బట్టి రాబోయే కాలం లో బంగారం ధరలు ఇంకా పెరుగు తాయా లేక క్యారెట్ తగ్గించి ధరలు తగ్గించే అద్భుతాలు సృష్టిస్తారా అనేది వేచి చూడాల్సిందే మరి.

## పి.వై.గోల్డ్ జిమ్ కు రాష్ట్ర స్థాయి అవార్డులు

**సన్మానాలదుకున్న విజేతలు**





హనుమాన్ జంక్షన్ :ఏప్రిల్ 22. మనం న్యూస్ సమాజంలో యువత పాత్ర చాలా ముఖ్య భూమిక వహిస్తుందని హనుమాన్ జంక్షన్ నుండి ఇంతమంది యువకులు రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ పోటీలలో విజయం సాధించడం చాలా గొప్ప విషయం అని కృష్ణామిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు,హనుమాన్ జంక్షన్ పి వై గోల్డ్ జిమ్ యువతి యువకులు రాష్ట్ర స్థాయిలో విజయం సాధించారు. ఈ సందర్భంగా సోమవారం రాత్రి హనుమాన్ జంక్షన్ జిమ్ ఆవరణలో అభినందన సభ జరిగింది. ముఖ్య అతిధిగా పాల్గొన్న చైర్మన్ చలసాని మాట్లాడుతూ ఇటువంటి క్రీడల్లో పాల్గొనడం వలన మానసికంగా శరీరకంగా ఎంతో పరిణీతి చెంది మంచి పౌరులుగా ఎదిగి దేశానికి పట్టుకొమ్మలవుతారని అన్నారు,ఈ జిమ్ లో ట్రైనింగ్ అయిన విద్యార్థులు సాధించిన విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని మరింత ముందుకు వెళ్ళాలన్నారు. జిమ్ నిర్వాహకులు బోలిశెట్టి ప్రసన్న కుమార్ ను అభినందించి సన్మానించారు, ఇంకా ఈ సభలో శ్రీ లక్ష్మీ బాలాజీ కన్స్ట్రక్షన్ అధినేత కేతినీడి తేజోమూర్తి మాట్లాడుతూ ఈ జిమ్ ఇక్కడ స్థాపించినప్పుడు ఇంత పేరు తెస్తుందని అభివృద్ధిచెందుతుందని అనుకోలేదన్నారు. హనుమాన్ జంక్షన్ కే గర్వకారణంగా నిలిచిందన్నారు. ఆరోగ్యవంతమైన జీవనానికి జిమ్ అనేది చాలా ముఖ్య భూమిక వహిస్తుందని తేజోమూర్తి పేర్కొన్నారు , ఇంకా ఈ కార్యక్రమంలో మెడివాలీ మల్టీ స్పెషలిటీ హాస్పటల్ అధినేత పంచకర్ల చక్రవర్తి, డాక్టర్ కోటే అశోక్ కుమార్, వీరమాచినేని వాణి చౌదరి , కృష్ణాజిల్లా పవర్ లిస్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు మారేళ్ళ వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర పోటీలలో విజయం సాధించిన పి వై గోల్డ్ జిమ్ పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులను అతిధులు ఘనంగా సత్కరించారు. అవార్డులు సాధించిన వారిలో బోలిశెట్టి ప్రసన్న కుమార్, పరిసే మురళీ, ప్రమోద్ గిరి ,పులకంటి దొరబాబు, ఇంకొల్లు సాహితి, సూరపనేని సాయిశ్రీ తదితరులు గోల్డ్, సిల్వర్,బ్రౌన్ మెడల్స్ సాధించినందుకు అతిధులు వీరిని ఘనంగా సన్మానించారు.

## ఓబీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి

**ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు**

**వరప్రసాద్ యాదవ్**



గాంధీనగర్, ఏప్రిల్ 22, మనం న్యూస్: కేంద్ర ప్రభుత్వం ఓబీసీ, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని అఖిల భారత ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ డిమాండ్ చేశారు.మంగళవారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వరప్రసాద్ యాదవ్, రాష్ట్ర ఓబీసీ మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ శ్రీదేవి యాదవ్ తో కలసి మాట్లాడారు. ఎస్సీ ఎస్టీ లకు వలే ఓబీసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించేందుకు ఓబీసి వర్గానికి చెందిన ప్రధాని నరేంద్ర మోదీ భాద్యత తీసుకోవాలనీ వరప్రసాద్ యాదవ్ డిమాండ్ చేశారు, బీసీ, ఓబీసీ ఉద్యోగులకు క్రిమిలేయర్ విధానం అమలు చేయటం సమంజసం కాదన్నారు, కేంద్రంలో ఓబీసీ లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు ప్రధాని నరేంద్ర మోదీ పై ఒత్తిడి తేవాలని వరప్రసాద్ యాదవ్ విజ్ఞప్తి చేశారు ఏపీ రాష్ట్రంలో బీసీ కులాల మహిళల పై జరుగుతున్న దాడులను ఖండిస్తూ వెంటనే రాష్ట్ర ప్రభుత్వం బీసీ రక్షణ చట్టం చేసేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని వరప్రసాద్ యాదవ్ సీఎం చంద్రబాబు నాయుడును కోరారు.ఓబీసీ మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ గా శ్రీదేవి యాదవ్ ను నియమిస్తూ జాతీయ అధ్యక్షులు వరప్రసాద్ యాదవ్ నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా రాష్ట్ర కన్వీనర్ గా నియమితులైన శ్రీదేవి యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 63 ప్రభుత్వ శాఖలలో ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ను బలోపేతం చేయడం ద్వారా బీసీ ఉద్యమం ను ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తానని తెలిపారు.తనని ఓబీసీ మహిళా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ గా నియమించిన ఓబీసీ సంఘం జాతీయ అధ్యక్షులు వరప్రసాద్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో ఓబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సుజాన్ సింగ్, విజయవాడ నగర ప్రధాన కార్యదర్శి కాశీ విశ్వనాథ్,ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి జి.మాధవ రావు ,డిఆర్ యూసీసీ సభ్యులు కాకు బాల నారాయణ, మహిళ సంఘం రాష్ట్ర కార్యదర్శిఎం .అంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి..







- పి.ఆర్.సి. కమిషన్‌ను తక్షణమే నియామించాలి
- ఒక విడత మంజూరు చేయాలి..
- ఉద్యోగులపై ఒత్తిడి తగ్గించండి..
- గురుకుల పాఠశాల ఉద్యోగులకు, ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులకు రిటైర్మెంట్ వయస్సు 62కు పెంచండి.
- ఏపి ఎన్జీజీవో నేతలు కె.వి. శివారెడ్డి, ఎ.విద్యాసాగర్.

విజయవాడ, ఏప్రిల్ 22 మనం బ్యూరో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై తక్షణమే దృష్టి సారించాలని వేతన సవరణకు సంబంధించిన వేతన సవరణ కమిషనర్ ని వెంటనే ఏర్పాటు చేయాలని, పెండింగ్లో ఉన్న మూడు డీఏలలో కనీసం ఒక విడత డియ్యను మంజూరు చేయాలని, ఉద్యోగులపై ఒత్తిడి తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని,గురుకుల పాఠశాల ఉద్యోగులకు, ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులకు రిటైర్మెంట్ వయస్సు పెంచాలని ప్రభుత్వాని డిమాండ్ చేస్తూ ఏపి ఎన్జీజీఓ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గం తీర్మానం చేసిన్నట్లు సంఘ రాష్ట్ర అధ్యక్షులు కె.వి. శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎ. విద్యాసాగర్ తెలిపారు. ఏపీ ఎన్జీజీఓ రాష్ట్ర కార్యవర్గ సమావేశం గాంధీనగర్లోని ఎన్జీజిఓ హెూమ్ లో మంగళవారం నిర్వహించారు. సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన పత్రికా ప్రతినిధులతో రాష్ట్ర అధ్యక్షులు కె.వి. శివారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై దృష్టి సారించాలన్నారు. మార్చి 17వ తేదిన జరిగిన ఏపీ జేఏసీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల ప్రకారం 14 డిమాండ్ల తో కూడిన వినతి పత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి అందజేశామన్నారు. ఏప్రిల్ 19న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో సమావేశమై డిమాండ్ల సాధన విషయంలో చర్చించడం జరిగిందన్నారు. ఈ సమావేశం ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సంఘం కోరిక మేరకు 6,300 కోట్ల రూపాయల నిధులను జమ చేయడంతో జి. పి. ఎఫ్., ఏపీజిఎల్ఐ, గ్రూప్ ఇన్సూరెన్స్, మెడికల్ రీయంబర్స్మెంట్ మరియు సిపిఎస్ చెల్లింపులు జరిగాయన్నారు. ఉద్యోగ సంఘాల ఆకాంక్షలను నేరవేర్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, చీఫ్ సెక్రటరీలకు ఎన్జీజివో రాష్ట్ర కార్యవర్గం పక్ష్యాన ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ప్రస్తుతం ఉద్యోగులకు బకాయి ఉన్న మూడు డి.ఏలు ప్రభుత్వం మంజూరు చేయవలసి ఉన్నదని, కనీసం ఒక డి.ఏ మంజూరు చేసి సరెండర్ లీవ్ బకాయిలు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.ఏపీఎన్జిజీవో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ. విద్యాసాగర్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాములో దాదాపుగా 30 వేల కోట్ల రూపాయల బకాయిలు పెండిరగులో ఉందన్నారు. అప్పట్లో ఉద్యోగులు స్వేచ్ఛగా మాట్లాడుకునే అవకాశం గాని, నిరసన తెలిపే హక్కును కూడా పూర్తిగా హరించిన విషయాన్ని గుర్తు చేశారు. నిరసన గళం ఎత్తిన వారిపై 3 వేలకు పైగా కేసు నమోదు చేయడం జరిగిందని, సకాలంలో వేతనాలను కూడా చెల్లించలేదన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రతి నెల 1వ తేదిన జీతాలను చెల్లించడంతో పాటు గత ప్రభుత్వం నిలిపివేసిన 7500 కోట్ల బకాయిలు ఉద్యోగులకు చెల్లించిందన్నారు. ఈ విషయంలో ఉద్యోగులు కొంత మేరకు సంతృప్తి చెందారన్నారు. అయితే ఉద్యోగులకు సంబంధించిన పిఆర్సి కమిషనర్ నియామకం, డి.ఏల మంజూరు, గురుకుల, పబ్లిక్ సెక్టార్ ఉద్యోగులకు పదవీ విరమణ వయసు 60 నుండి 62 సంవత్సరంలకు పెంచాలని సరెండర్ లీవ్ బకాయిలు డి.ఎ., పి.ఆర్.సి బకాయిలు మంజూరు చేయడం వంటి అంశాలన్నిటి పైనా ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. 2004కు ముందు నోటిఫికేషన్ ద్వారా నియానుకం పొందిన ఉద్యోగులు 57 మెమో ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని వర్తింపచేయాలని కోరారు.2024లో చేసిన చట్ట సవరణ ప్రకారం 2014 ముందుకు నియమించబడిన కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని సమావేశంలో తీర్మానం చేశామని తెలిపారు. గ్రామ సచివాలయ ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని, గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగులను వివిధ డిపార్ట్మెంట్లలో ప్రమోషనల్ ఛానళ్లను కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఏపీ జేఏసీ ఇచ్చిన 14 డిమాండ్ల మీద ప్రభుత్వం, ఉద్యోగ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయాలని, ఉద్యోగులకు చెల్లించవలసిన బకాయిలపై రోడ్ మ్యాప్ ప్రకటించాలనికూడా రాష్ట్ర కార్యవర్గ సమావేశం తీర్మానించిందన్నారు.ఉద్యోగులకు సంబంధించి తీవ్రమైన పని ఒత్తిడి ఉందని, పరిమితికి మించి అవసరం లేని యాపులు, డేటా సర్వేలు, వీడియో కాన్ఫరెన్స్ లతో ఉద్యోగులు తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నారన్నారు. ఉద్యోగులను సెలవు దినములలో కూడా కార్యాలయములో విధులు నిర్వహించవలసి రావటం, వీడియో కాన్ఫరెన్సులు నిర్వహించటంతో ఉద్యోగులు కుటుంబ సభ్యులతో గడిపే సమయం లేకుండా పోతుందని, ఈ విషయంపై ఉద్యోగులు ఎంతో మానసిక ఒత్తిడి ఎదుర్కొంటున్నారని తెలిపారు. వివిధ డిపార్ట్మెంట్లలో పనిచేసే ఉద్యోగుల తగిన ఇంటర్నెట్ సిగ్నెల్ సదుపాయాలూ లేకుండా ఎఫ్ ఆర్ ఎస్ నమోదు చేయడం కష్టసాధ్యమైన విషయమని, ఫీల్డ్ లో ఉన్న మెడికల్ సిబ్బందికి ఫ్ఆర్ఎస్ నుంచి మినహాయింపు ఇవ్వాలని కార్యవర్గం తీర్మానించినట్లుగా ప్రధాన కార్యదర్శి ఎ. విద్యాసాగర్ వివరించారు.పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి కె. జగదీశ్వరరావు, కోశాధికారి ఎ. రంగారావు, సహాధ్యక్షులు వి. దస్తగిరి రెడ్డి, ఉపాధ్యక్షులు డి.వి.రమణ, వై.ప్రసాద్,పి. శ్రీనివాస్, జె.మాధవ్, పి. శ్రీనివాసులు, ఎస్కె. నాగుర్ షరీఫ్, బి. వెంకటేశ్వర్లు, వి. కృష్ణ, ప్రచార కార్యదర్శి బి. జానకి, కార్యదర్శులు వి. సుబ్బారెడ్డి, ఎస్. బి. వి. రాంప్రసాద్, ఎ.ఆర్.కె నాయుడు, ఎం. వి. కృష్ణారెడ్డి, పి. శివప్రసాద్, మహిళా విభాగం చైర్పర్సన్ వి. నిర్మల కుమారి, కార్యదర్శి బి. తులసీ రత్నం, కన్వీనర్ పి. మాధవి, సబ్ కమిటీ కన్వీనర్ ఏఐఎస్ జిఈఎఫ్ ఎం. రాజలక్ష్మి, వి. శాంతిశ్రీ, క్యాపిటల్ సిటీ అధ్యక్షులు సిహెచ్ నాగభూషణం, కార్యదర్శి జి. కిషోర్ బాబు తదితరులతోపాటు రాష్ట్రంలోని 26 జిల్లాలకు చెందిన అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు కొరత రాకుండా చూడాలి





**సంబంధిత మిల్లర్ నుండి గన్ని బ్యాగులను ముందుగానే సేకరించుకుని స్టాక్ నిల్వ ఉంచాలి-జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి**

ఉండి: ఏప్రిల్ 22, 2025 (మనం న్యూస్ )మంగళవారం ఉండి మండలం యండగండి గ్రామంలోని రైతు సేవా కేంద్రమును జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. రైతులతో మాట్లాడుతూ రైతు సేవ కేంద్రం ద్వారా కొనుగోలు సక్రమంగా జరుగుతుందా, అధికారులు అందరూ మీకు సహకరిస్తున్నారా, ఏమైనా ఇబ్బందులు ఉంటే తెలపాలని అన్నారు. తేమ శాతమును రైతులతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వం ద్వారా సేకరిస్తున్న ధాన్యం కొనుగోలు అన్ని బాగున్నాయని, అధికారులు సకాలంలో స్పందిస్తున్నారని రైతులు తెలిపారు. గోనె సంచులు కొరత ఉందని రైతులు జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా యండగండి సొసైటీ స్టాక్ ను పరిశీలించారు. సంబంధిత రైస్ మిల్లర్లతో ఫోన్లో మాట్లాడారు. మిల్లులు వారీగా ట్యాగ్ చేసి అవసరమైన రైతులకు 20 వేలు గోనె సంచులను అందజేయాలని తాహసిల్దార్, సొసైటీ అధికారులను ఆదేశించారు. డామేజీ ఏమైనా ఉంటే వెంటనే రిఫర్ చేసి కొత్తవి తీసుకోవాలని సూచించారు. స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. ఎంత స్టాకు తీసుకున్నాము, రైతులకు ఎంత అందజేస్తున్నాం రిజిస్టర్లలో నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 2024 - 25 సంబంధించి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయటం జరుగుతుందని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మిల్లుకు ధాన్యం తోలిన 48 గంటలు వ్యవధిలో రైతు ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందని అన్నారు. రైతులు ఎటువంటి ఇబ్బంది పడకుండా ధాన్యం కొనుగోలు కొరకు కావలసిన అన్ని ఏర్పాట్లను చేయటం జరిగిందని తెలిపారు. గోనే సంచులు కొరత లేకుండా చర్యలు తీసుకోవటం జరిగిందని రైతులకు సకాలంలో అందజేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో రైతు సేవా కేంద్రాల ద్వారా 59 లక్షల గోనె సంచులు పంపిణీ చేయడం జరిగినదని తెలిపారు. ప్రతి రైతు సేవా కేంద్రాలో అవసరమైన గోనెసంచులను ముందుగానే సంబంధిత రైస్ మిల్లర్ల నుండి తీసుకుని రైతుల కొరకు అందుబాటులో ఉంచడం జరిగిందని, ప్రభుత్వం ఏర్పాటుచేసిన అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకొవాలన్నారు.ఈ సందర్భంలో తహసిల్దార్ కె.నాగార్జున, ఎంఏఓ బి.సంధ్య, ఎంఎల్ఓ వర్జిని, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు

## కౌలు భూముల వేలం ద్వారా వేదాద్రి నారసింహు నికి 7 లక్షల 6వేల 500 ఆదాయం





జగ్గయ్యపేట ఏప్రిల్ 22 మనం న్యూస్ జగ్గయ్యపేట మండలంలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రం వేదాద్రి శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి వారికి భూముల కౌలు వేలం ద్వారా 7 లక్షల6 వే ల500 ఆదాయం లభించినట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు. యోగానంద లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానముకు సర్వ సంపూర్ణ హక్కు భు క్తములు కలిగిన వేదాద్రి, రావిరాల ,బండి పాలెం గ్రామాలలోని కవులు భూములు 28 బిట్లకు గాను 160.77 సెంట్లు కు సంబంధించి మంగళవారం ఆలయ ప్రాంగణంలో జగ్గయ్యపేట శ్రీ రంగనాయక స్వామి వారి ఆలయ కార్య నిర్వహణ అధికారి సిహెచ్ జయప్రకాష్ బాబు పర్యవేక్షణలో సీ ల్డ్ టెండర్ కం బహిరంగ వేలం పాటలు నిర్వహించగా 14 బిట్లకుగాను 90.68 సెంట్లకు కౌలు రైతులు వేలంపాటలో పాల్గొని ఏడు లక్షల ఆరువేల ఐదు వందలుహెచ్చు పాటకు పాడుకున్నట్లు తెలిపారు. ఈ బిట్లకు గత సంవత్సరం కన్నా ఈ ఏడాది 1,80,000 ఆదాయం పెరిగినట్లు కార్య నిర్వహణ అధికారి సురేష్ బాబు తెలిపారు. మిగిలిన 14 బిట్లకు వేలంపాటలకు ఎవరు పాల్గొనని కారణంగా కౌలు వేలంపాటలు వాయిదా వేసినట్లు వివరించారు. అలానే స్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఒక సంవత్సరం కాల పరిమితికి టెంట్ హౌస్ షామియానా పొంగల్ షెడ్డు నడుపుటకు లైసెన్సు కోసం జరిగిన వేలం పాటలకు ఎవరు పాల్గొనని కారణంగా పాటలను వాయిదా వేసినట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త వెలగపూడి ఇందిరా దత్తు తరుపున వారి ప్రతినిధులు , ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

మనం
బుధవారం 23 - 04 - 2025

# ఆర్టీసీ కాలనీలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్న శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్





జగ్గయ్యపేట ఏప్రిల్ 22 మనం న్యూస్ బిజగ్గయ్యపేట పట్టణంలో ఆర్టీసీ కాలనీలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ఇతర కౌన్సిల్ సభ్యులతో ఇతర నేతలతో కలిసి శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. వార్డులో ప్రధానంగా సిసి రోడ్లు డ్రైనేజీలు, ప్రధానంగా కరెంటు సమస్యలు ఆ ప్రాంత వాసులు ఎమ్మెల్యే రాజగోపాల్ దృష్టికి తీసుకురావడంతోఎలక్ట్రికల్ ఏడీ మరియు సిబ్బంది ని పిలిపించి కొన్ని సమస్య వెంటనే అక్కడ పరిష్కరించి మిగిలిన ఎలక్ట్రికల్ సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని ఆదేశించారు .అదేవిధంగా వేపల వాగు ను పరిశీలించి దానిని త్వరలోనే ప్రక్షాళన చేస్తామని వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్ తెలుగుదేశం నేతలు,యామర్తి బోస్ యాదవ్, పూసల పుల్లారావు, కౌన్సిల్ సభ్యులుఇర్రి నరసింహారావు, పేరం సైదేశ్వర రావు, నేతలువేదులాపురి సైదా, చిలుకూరి కార్తీక్, కొత్త నాగరాజు,మౌలాలి మరియు మున్సిపల్ సిబ్బంది ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజగోపాల్

జగ్గయ్యపేట మండలం షేర్ మొహమ్మద్ పేట జడ్పీహెచ్ హైస్కూల్లో నూతనంగా నిర్మించిన మధ్యాహ్న భోజనశాలను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ ప్రారంభించారు. సుమారు 16.44 నిధులతో సమీపంలోని సిమెంట్ కర్మాగారం సహకారంతో నిర్మించిన ఈ భోజనశాలను ఎమ్మెల్యే రాజగోపాల్ ప్రారంభించారు. అనంతరం స్కౌట్ విద్యార్థులకు యూనిఫాములను పంపిణీ చేశారు. వేసవి సెలవులు అనంతరం తిరిగి జూన్లో నూతనంగా చేరనున్న ముగ్గురువిద్యార్థులకు ఎమ్మెల్యే రాజగోపాల్ చేతుల మీదగా అడ్మిషన్లను అందించారు. విద్యార్థిని విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే రాజగోపాల్ భోజనం చేసారు. ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని రానున్న రోజుల్లో విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలను సాధించాలని ఎమ్మెల్యే రాజగోపాల్ విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో సిమెంట్ కర్మాగారం ప్రతినిధులు, హెచ్ఎం వాణి ఎస్ఎంసి చైర్మన్ మరియు గ్రామ పార్టీ నేత షేక్ సుభాని, మెట్టల రమణ, షేక్ నాగుల మీరా, కమలేష్, బడే మియా, భాషా ,సుధాకర్ ,వాసుదేవర రెడ్డి ,ముల్లంగి మధు ,స్కూల్ చైర్మన్ అప్పారావు నాగులు అన్నే పాక పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులతో పేదల కుటుంబాల్లో వెలుగు నింపిన మంత్రి రామానాయుడు.



పాలాభి షేకం చేసిన ఉపాధి కార్మికులు





పాలకొల్లు, ఏప్రిల్ 22,మనం ప్రతినిధి : యలమంచిలి మండలం అడవి పాలెం గ్రామంలో ఉపాధి హామీ పనులను కూటమి నాయకులు పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామసభను అధికారులు నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ మంత్రి రామానాయుడు పేదల కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపేలా ఉపాధి హామీ పనులకు మంజూరు తీసుకువచ్చారన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో ఉపాధి హామీ పనుల కింద రూపాయి పని లేదన్నారు. ఈ గ్రామానికి ఉపాధి హామీ పథకం కింద నిధులు వచ్చే అవకాశం లేకపోయినా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లను స్వయంగా కలిసి అతి కష్టం మీద నిధులు తీసుకువచ్చారని అందుకు గ్రామస్తులంతా మంత్రి రామానాయుడుకు రుణపడి ఉండాలని నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి నిమ్మల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ ప్రేమాన్విత, గ్రామకార్యదర్శి ఓదూరి మాధవి ఉషారాణి, టీడీపీ నాయకులు మామిడిశెట్టి పెద్దిరాజు, బోనం నాని, కడలి గోపి, ఆర్ సత్యనారాయణ రాజు, అరిమిల్లి శ్రీనివాస్, సీతారామాంజ నేయులు, రత్న రాజు, చెరుకూరి అంజిబాబు, కాపిశెట్టి సోమేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల జీవన పరిస్థితులు మెరుగుపరుస్తాం



బట్టాయిగూడెం ఏప్రిల్ 22 మనం న్యూస్ పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు మెరుగైన జీవన పరిస్థితులు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అమలు చేస్తామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ చెప్పారు. మంగళవారం బుట్టాయిగూడెం మండలం రెడ్డి గణపవరం లోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు అంత్యోదయ అన్న యోజన కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా కాలనీలోని నిర్వాసితుల సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకమైన జాతీయ బహుళార్ధసాధక సాగునీటి ప్రాజెక్ట్ అయిన పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి తమ భూములు త్యాగంచేసిన 35 వేల మంది నిర్వాసితుల త్యాగాలను తమ ప్రభుత్వం ఎప్పటికీ మరచిపోదని, వారిని ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల పోలవరం పర్యటన సందర్భంగా నిర్వాసితుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, వాటిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి నిర్వాసితులకు పూర్తిస్థాయిలో న్యాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు. నిర్వాసితులకు ఆహార భద్రతాకీ అంత్యోదయ అన్నా యోజన కార్డులు అందజేసి వారికి ప్రతినెలా 35 కేజిల బియ్యన్ని ఉచితంగా అందిస్తున్నామన్నారు. నిర్వాసితుల కుటుంబాలలోని యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, ఇందుకోసం ప్రత్యేక సర్వేని నిర్వహిస్తామన్నారు. పునరావాస కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యా, వైద్యం తదితర మౌలిక సదుపాయాలను ఆరు నెలలులోగా కల్పించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. కాలనీలలో ఎట్టిపరిస్థితులలోను త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని, అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పోలవరం నియోజకవర్గంలో రోడ్డు అభివృద్ధికి గత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే 27 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మరో 20 కోట్ల రూపాయలు మంజూరు చేస్తామని మంత్రి చెప్పారు. నిర్వాసితులకు నిబంధనల మేరకు పరిహారాన్ని పూర్తిస్థాయిలో అందిస్తామన్నారు. రాష్ట్రంలో 4.64 కోట్ల రైస్ కార్డు హెూల్డర్లకు ప్రతినెల బియ్యన్ని అందిస్తున్నామన్నారు. కొత్త రేషన్ కార్డుల జారీని త్వరలో చేపడతామని మంత్రి చెప్పారు. కూటమి ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా సమాన ప్రాధాన్యతనిస్తున్నదని, రాష్ట్రంలోని 63 లక్షల మందికి ప్రతినెల 2 వేల 700 కోట్ల రూపాయలను పెన్షన్లుగా అందిస్తున్నామన్నారు. రానున్న విద్యా సంవత్సరం నుండి 9 వేల 600 రూపాయలతో తల్లికి వందనం పథకం ద్వారా కుటుంబంలో పథకం వర్తింప చేస్తామన్నారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమీషనర్ సౌరబ్ గౌర్ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు అంత్యోదయ అన్నా యోజన కార్డులు అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించిన వెంటనే పునరావాస కాలనీలో మొదటివిడతలో సర్వే చేసి కార్డులు అందిస్తున్నామని, ఇంకా అర్హులైవరైనా ఉంటే వారికి కూడా అందిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ ముంపు గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి అంత్యోదయ అన్నా యోజన అర్హులని గుర్తించడం జరిగిందన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసిత కుటుంబాలకు ప్యాకేజి తో పాటు ఆయా కుటుంబాలు జీవన ప్రమాణాల స్థాయిని పెంచేందుకు వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నమన్నారు. పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ పేదల, రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. ఎన్నడూలేని విధంగా రైతుల నుండి సేకరించిన ధాన్యానికి 6 నుండి 24 గంటలలోగా వారి ఖాతాలకు కూటమి ప్రభుత్వం సొమ్ము జమచేసిందన్నారు. 18 సంవత్సరాల వయస్సు నిండిన యువతకు, పెళ్ళైనవారికి కూడా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి అందించాలన్న నిర్వాసితుల విజ్ఞప్తిని పరిలిస్తామని మంత్రివర్యులు చెప్పారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, ఐటిడిఏ పివో రాములు నాయక్, ఉంగుటూరు శాసన సభ్యులు పత్సమట్ల ధర్మరాజు, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, ఆర్ టిసి జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఆర్డిఓ ఎం.వి. రమణ, తహశీల్దారు అచ్యుత్, జనసేన నాయకులు కొటికలపూడి గోవిందరాజు, కరాటం సాయి, గడ్డమనుగు రవి, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జంక్షన్ మానవత ప్రెసిడెంట్ గా బాణాల నరసింహారావు



హనుమాన్ జంక్షన్ : ఏప్రిల్ 22 మనం న్యూస్ 2025ు 2026 సంవత్సరానికి మానవతా హనుమాన్ జంక్షన్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం మానవత కార్యాలయంలో జరిగిన ఏకగ్రీవంగా చైర్మన్ మారుబోయిన కోటేశ్వరరావు పర్యవేక్షణలో ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా బాణాల నరసింహారావు, కార్యదర్శి పాబోలు గణేష్ బాబు ,ట్రెజరర్ గా ఘంటా ఇందిరా దేవి, ఉపాధ్యక్షులు గా రేవిణిశెట్టి సూర్యనారాయణ, సహాయ కార్యదర్శి గా మరీదు వెంకటస్వామి ని ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులు గా బీరం వెంకట సుబ్బారావు, పులప రాజారావు,ఉడత కృష్ణమోహన్, గోళ్ళ మల్లికార్జునరావు ను ఎన్నుకున్నారు. డైరెక్టర్స్ బోర్డు ఏకగ్రీవంగా వీరందరినీ ఎన్నుకుందని చైర్మన్ మారుబోయిన కోటేశ్వరరావు ప్రకటించారు.

# ఘనంగా గవరపేట పాఠశాల వార్షికోత్సవం



పాలకొల్లు, ఏప్రిల్ 22, మనం ప్రతినిధి:పాలకొల్లు మండలం గవరపేట ప్రాథమికోన్నత పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి మంజుల అధ్యక్షతన జరిగిన సభలో ఎంఈఓ లు జి వీరాస్వామి, గంగాధర్ శర్మ, టిడిపి నాయకులు మల్ల వెంకట మురళి, ఎల్లపు వెంకట సత్యనారాయణ, దొడ్డి ధనలక్ష్మి, ఎల్లపు మణి పాల్గొన్నారు.

# ధాన్యపు రాశులు పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్





గొల్లప్రోలు ఏప్రిల్22మనం న్యూస్ గొల్లప్రోలు పట్టణ శివారులోని ధాన్యపు రాశులను జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా పరిశీలించారు. మంగళవారం జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా వ్యవసాయాధికారి విజయ్ కుమార్ పట్టణ శివారులో రైతులు ఆరబెట్టిన ధాన్యపు రాశులను పరిశీలించి ధాన్యపు కొనుగోళ్లపై రైతులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ధాన్యం ఎక్కడ అమ్మాలో తమకు తెలియడం లేదని ఏ రకానికి ఎంత ధర వస్తుంది, ధాన్యం ఎక్కడ విక్రయించాలి అన్న విషయం ఇప్పటికీ చాలామంది రైతులకు తెలియడంలేదన్నారు.దండోరా, మైక్ ల ద్వారా ప్రచారం చేస్తే చాలామందికి అవగాహన కలుగుతుందన్నారు. దీనిపై స్పందించిన జాయింట్ కలెక్టర్ రైతులు అందరికీ తెలిసే విధంగా ప్రచారం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే విక్రయించాలని, తేమ 17% వచ్చిన తర్వాత ధాన్యం విక్రయిస్తే 75 కేజీల బస్తాకు 1,740రూపాయలు, కామన్ వెరైటీ కి 1,725 రూపాయలు ధర లభిస్తుందన్నారు. ధాన్యం విక్రయించిన 24 గంటల నుండి 36 గంటల లోపు రైతు బ్యాంకు ఖాతాలో సొమ్ము జమ అవుతుందని తెలిపారు. జాయింట్ కలెక్టర్ వెంట తహసిల్దార్ సత్యనారాయణ, వ్యవసాయ శాఖ పిఠాపురం ఏడి పి స్వాతి, మండల వ్యవసాయాధికారి కె వి వి సత్యనారాయణ, జనసేన నాయకులు కడారి తమ్మయ్య నాయుడు, బలిరెడ్డి గంగబాబు, పర్ల రాజా తదితరులు ఉన్నారు.

# కుక్కునూరు సబ్ ట్రాన్స్ఫార్మర్ కు మరమ్మత్తులు

కుక్కునూరు, ఏప్రిల్ 22 ( మనం న్యూస్ ). నేడు, రేపు అనగా బుధవారం, గురువారం 33/11 కేవీ కుక్కునూరు సబ్ స్టేషన్ లో పవర్ ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తులు నిమిత్తం సబ్ -స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల్లోని అగ్రికల్చర్, డ్రింకింగ్ వాటర్ సర్వీసులకు 03 సప్లై తెల్లవారుజామున 12 గంటల నుండి వరుసగా 11 కేవీ దాచారం ఫీడర్, ఉప్పేరు ఫీడర్స్ కు 03 గం చొప్పున ఇవ్వబడుతుంది. అలానే సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలకు 01 పి ఎచ్ సరఫరా మాత్రం పూర్తిగా ఉంటుంది. 33/11 కేవీ కుక్కునూరు సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. కావున విద్యుత్ వినియోగదారులందరు విద్యుత్ శాఖ వారికి సహకరించవలసిందిగా జంగారెడ్డి గూడెం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పీర్ అహ్మద్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు.

# అంగన్వాడీలకు గ్రాడ్యుటి పెంపు హర్షణీయం

## డ్వాక్రా సాధికార కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత



జగ్గయ్యపేట ఏప్రిల్ 22 మనం న్యూస్ అంగన్వాడీలకు ప్రభుత్వం గ్రాడ్యుటి పెంచడం పట్ల తెలుగుదేశం పార్టీ అంగన్వాడి ,డ్వాక్రా సాధికార కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం పాత్రికేయులతో మాట్లాడుతూ గత జగన్మోహన్ రెడ్డి పాలనలో ఒక్క అంగన్వాడీ భవనం కట్టలేదని జగన్ రెడ్డి పాలనలో అంగన్వాడీల దుస్థితి దారుణంగా ఉండేదని అన్నారు. గత ప్రభుత్వాలు జీతాలు ఎప్పుడు ఇచ్చేవారో తెలియదని అన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక 4200 నుంచి పదివేల ఐదు వందలకు అంగన్వాడీల జీతం పెంచిన ఘనత చంద్రబాబుదే అని అన్నారు.జగన్మోహన్ రెడ్డి పాలనలోలా అంగన్వాడీలు రోడ్డు ఎక్కే పరిస్థితి చంద్రబాబు పాలనలో ఉండదని అన్నారు. అంగన్వాడీలకు ఇచ్చిన అన్ని హామీలను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆచంట సునీత అన్నారు.

# పల్లంకుర్రు లో పోషన్ పక్వాడ కార్యక్రమం




కాట్రేనికోన ఏప్రిల్ 22 మనం న్యూస్ పల్లంకుర్రు పంచాయతీ పరిధిలో ని పల్లంకుర్రు సెక్టార్ ఐ చెరువు కోడ్ నెంబర్ 187 అంగన్వాడీ సెంటర్ (తుఫాను బిల్డింగ్) నందు సీడీపీవో ఐ విమల ఆధ్వర్యంలో "పోషణ పక్వాడ" కార్యక్రమం మంగళవారం జరిగింది.కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ నాతి అలివేణి, ఎంపీటీసీ సభ్యులు గిడ్డి తిరుపతి సత్యనారాయణ (జి టీ ) విచ్చేసి కార్యక్రమం ను ఉద్దేశించి మాట్లాడారు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు కోసం ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న పధకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు . వెయ్యి రోజుల ప్రణాళిక సంరక్షణ, లబ్ధిదారులు తమంటట తామే స్వయంగా పోషణ ట్రాకర్ యాప్ నందు నమోదు చేసుకునే విధానం, పిల్లల్లో తీవ్ర పోషకాహర లోపాన్ని నివారించడం, ఉభకాయం తగ్గించి ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవాటు చేయడం అనే నాలుగు అంశాలు మీద అంగన్వాడీ సూపర్వైజర్ కుమారి లంకే వెంకట రమణి కార్యక్రమం లో తెలిపారు. ఈ కార్యక్రమం లో స్కూల్ ఉపాధ్యాయులు, ఏ ఎన్ ఎం లు, హెల్త్ సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది, అధిక సంఖ్య లో తల్లులు హాజరయ్యారు

# చిత్ర నీరాజనం



మనం న్యూస్ కాట్రేనికోన క్యాథలిక్కుల అత్యున్నత మత గురువు పోప్ ఫ్రాన్సిస్ తన యావత్తు జీవితాన్ని ప్రభువు సేవకై అంకితం చేసారు. విశ్వాసం, ధైర్యం, విశ్వ మానవ ప్రేమ, నిరుపేదలు, బలహీనుల కోసం, సువార్త విలువలతో జీవించాలని ప్రభోదనలు చేస్తూ... ఏసుక్రీస్తు కు నిజమైన శిష్యునిలా జీవించిన పోప్ ఫ్రాన్సిస్ అందరినీ దుఃఖ సాగరంలో ముంచి ప్రభువు వద్దకు చేరుకున్నారు. అయన ఖ్యాతిని ఇనుమడింప చేస్తూ కాట్రేనికోన కు చెందిన చిత్ర కారుడు అంజి ఆకొండి గీసిన చిత్రం

## వార్షికోత్సవ కార్యక్రమం లో వూటుకూరి కి సత్కారం



అమలాపురం ఏప్రిల్ 22 మనం న్యూస్ కడియం మండలం వీరవరం గ్రామం నాగన్నబాబు పుట్ట 27వ వార్షికోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగా సంక్షేమ సంఘం అధ్యక్షులు వూటుకూరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానికులు తో పలు అంశాలు పై ముచ్చటించారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అయన కు చిరు సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, యినుమర్తి ప్రభాత్ , ఉప్పు వీరభద్రుడు దొంతంశెట్టి గణపతి, కొమ్మన రమణయ్య దొంతంశెట్టి సూరిబాబు , రుద్ర గణేష్, రాము, గణేష్, సాయి, సత్తిపండు, రాజేష్, తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా వరసిద్ధి వినాయకుని పదకొండవ వార్షికోత్సవ వేడుకలు

### 108 కేజీల బెల్లంతో అలంకరణ



జగ్గయ్యపేట ఏప్రియల్ 22 మనం న్యూస్ జగ్గయ్యపేట పట్టణంలోని సీతారాంపురం చింతల తోపులో వేంచేసి ఉన్న శ్రీ వరసిద్ధి వినాయకుని 11వ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారికి విశేష అభిషేకాలు అలంకారాలను నిర్వహించారు. స్వామివారికి 108 లీటర్ల చెరుకు రసం ,108 లీటర్ల ఆవు పాలు, 108 లీటర్ల పెరుగు, 108 లీటర్ల బెల్లం పానకంతో స్వామివారికి అభిషేకాలను నిర్వహించారు. ప్రత్యేక పూజలు అలంకారాలను ఆలయ అర్చకులు మార్తి సాంబశివశర్మ 108 కేజీల బెల్లంతో విశేష అలంకరణ, సహస్ర ఉండ్రాళ్ళ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. అనంతరం అన్న సమారాధన చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని వరసిద్ధివిఘ్నేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు.

## పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో జగ్గంపేట లో డొక్కా సీతమ్మ క్యాంటీన్.

నిర్వహణ తుమ్మలపల్లి రమేష్



జగ్గంపేట ఏప్రియల్ 22: మనంన్యూస్. జగ్గంపేట నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రతీ మంగళవారం జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు .ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ప్రతి మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఈ అన్నదానం జరుగుతుంది. కార్యక్రమానికి రామచంద్రపురం గ్రామం సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణ శేఖర్ హాజరై పేదలకు స్వయంగా అన్నం వడ్డించడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు స్ఫూర్తితో గత ఎన్నికల అనంతరం నుండి జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ గారు ఆధ్వర్యంలో ఈ డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నారని,ప్రతివారం పేదలు, ఇతర ప్రాంతాల నుంచి జగ్గంపేట పని మీద వచ్చే వారు ఇక్కడ అన్నం స్వీకరించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమం లో మేడిపోయిన శ్రీను, కురుమల్ల నాగేశ్వరరావు, సూరపరెడ్డి నరేష్, గంధం శ్రీనివాస్,సత్తి సోమరాజు, అంకం ఓం కృష్ణ , డ్రిల్ మాస్టర్ గారు, అడబాల వీరబాబు, ముత్యాల వెంకటరాజు,ఎర్ర సాయి ఇతరులు ఉన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఆనందరావు



అమలాపురం ఏప్రిల్ 22 మనం ప్రతినిధి వన్నెచింతలపూడి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు మంగళవారం ప్రారంభించారు అనంతరం పిఎసిఎస్ నందు ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని ప్రసంగించినారు. ఈ కార్యక్రమంలో ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు , నడింపల్లి అర్జున్ వర్మ నడింపల్లి రాంబాబురాజు , దంతులూరి వాసురాజు , గ్రామ సర్పంచ్ నక్కా రాజారత్న నాగమణి కృష్ణ గ, అలాటి బాలయోగి , పరమట రాంప్రసాద్ పరమట చిట్టిబాబు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో 15 మందికి కంటి ఆపరేషన్లు



జగ్గయ్యపేట ఏప్రిల్ 22 మనం న్యూస్ జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో 15 మందికి మంగళవారం కంటి ఆపరేషన్లు నిర్వహించినట్లు కోఆర్డినేటర్ కట్ట వెంకట నరసింహారావు తెలిపారు. మంగళవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత నెల నాలుగవ తేదీన జగ్గయ్యపేటమండలంలోని గౌరవరం గ్రామంలో ఉచిత వైద్య నేత్ర శిబిరం నిర్వహించామని వైద్య శిబిరంనలో 15 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించడం జరిగిందని తెలిపారు.కంటి ఆపరేషన్లు అవసరమైన 15 మందికి విజయవాడలోని శంకర్ నేత్రాలయ కంటి వైద్యశాలలో మంగళవారం ఆపరేషన్లు నిర్వహించినట్లు కట్ట నరసింహారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె శ్రీనివాసరావు ,జయప్రద ఫౌండేషన్ సీఈవో చాముండేశ్వరి, రఘు ,కోఆర్డినేటర్ కట్ట వెంకట నరసింహారావు లు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ బి రోడ్డు ఆక్రమణల తొలగింపు చర్యలు





ఎంపీడీవో, ఇంచార్జ్ డీఎల్పిఓ రాజు ఆధ్వర్యంలో.

ఆలమూరు ఏప్రిల్ 22 మనం న్యూస్. ఆర్ అండ్ బి రహదారిగా ఉన్న మండలంలోని చొప్పెల్ల ప్రధాన రహదారి ఆక్రమణలు తొలగింపుకు చర్యలు చేపట్టినట్లు ఇన్చార్జ్ డిఎల్పిఓ, ఎంపీడీవో ఏ.రాజు అన్నారు. ఈ మేరకు మంగళవారం స్థానిక పంచాయతీ కార్యదర్శి మల్లిడి విజయరెడ్డితో కలిసి జెసిబి సాయంతో జరుగుతున్న ఆక్రమణల తొలగింపులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలందరి సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన ప్రధాన రహదారులను ఆక్రమించడం నేరమన్నారు. రోడ్డు పక్కన నివాసాలు ఉండే వారు ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని తగు జాగ్రత్తలు తీసుకొని ఇల్లు నిర్మాణాలు చేసుకోవాలన్నారు. నిబంధనలు ఎవ్వరూ అతిక్రమించవద్దని, అలా పాల్పడే వారిపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. గ్రామ ప్రధాన వీధులు విశాలంగా ఉంటే ట్రాఫిక్ అంతరాయాలు వంటి పలు ఇబ్బందులు ఉండవని గ్రామస్తులకు ఎంపీడీవో రాజు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది శ్రీనివాస్, సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# అపార్ట్ మెంట్లు, మాల్స్ ను తరుచూ తనిఖీ చేయాలి

- ఎన్ ఓ సి కి విరుద్ధంగా నిర్మాణాలు ఉంటే చర్యలు తప్పవు
- గ్రామాల్లో, పట్టణాల్లో అగ్నిప్రమాద నివారణ కమిటీలు ఏర్పాటు చేయాలి
- కమిటీల వారితో కనీసం మూడు నెలలకు ఒక సారి సమీక్ష సమావేశాలు నిర్వహించాలి.
- వంగలపూడి అనిత, రాష్ట్ర హోం, విపత్తు నిర్వహణ శాఖమాత్యులు



విజయవాడ ఏప్రిల్ 22 మనం బ్యూరో రాష్ట్రవ్యాప్తంగా అగ్నిప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, వేసవి కాలంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర హోం, విపత్తు నిర్వహణ శాఖమాత్యులు వంగలపూడి అనిత చెప్పారు. అగ్నిప్రమాదాల నివారణ, ముందస్తు చర్యల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన మరియు అగ్నిమాపక సేవల రాష్ట్ర కార్యాలయంలో హోం శాఖామాత్యులు వంగలపూడి అనిత మంగళవారం ఆ శాఖాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో హోం శాఖామాత్యులు వంగలపూడి అనిత మాట్లాడుతూ ఇటీవల అనకాపల్లి లో జరిగిన ఫైర్ వర్క్స్ వంటి అగ్నిప్రమాదం పునరావృతం కాకుండ చూడాలన్నారు. అనకాపల్లిలో మొత్తం 45 ఫైర్ వర్క్స్ ఉండగా వాటిలో 25 ఫైర్ వర్క్స్ కు కు మాత్రమే పర్మిషన్స్, రెన్యూవల్స్ ఉన్నాయని గుర్తించామన్నారు. రాష్ట్రంలో ఇలాగే గుర్తింపులేని ఫైర్ వర్క్స్ తయారీ కేంద్రాలు ఉన్నాయని వాటిని గుర్తించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. నిబంధనల మేరకు వారిపై చర్యలు తప్పవన్నారు. ఎన్ బి సి నిబంధనల ప్రకారం ఫైర్ డిపార్ట్ మెంట్ ఎన్ ఓ సీ ఇవ్వాలన్నారు. అపార్ట్ మెంట్లు, పాఠశాలలు, ఆసుపత్రులు, ఇండస్ట్రీస్ అన్నింటికి ఫైర్ ఎన్ ఓ సి ఖచ్చితంగా ఉండాలన్నారు. ఇకపై సెల్ఫ్ డిక్లరేషన్ పై ఎన్ ఓ సీ లు జారీ చేయవద్దు అని మంత్రి అనిత ఆదేశించారు. ఫైర్ అధికారులు ఖచ్చితంగా ప్రత్యక్ష పరిశీలన చేసి ఎన్ ఓ సీ జారీ చేయాలన్నారు. అలాగే అపార్ట్ మెంట్లు, పాఠశాలలు, ఆసుపత్రులు, ఇండస్ట్రీస్ వంటి వాటిని తరుచూ పర్యవేక్షణ జరపాలన్నారు. ఎన్ ఓ సి కి విరుద్ధంగా నిర్మాణాలు ఉంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 2014-19 మధ్య కాలంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం రాష్ట్ర సెక్రటేరియట్ ను వార్షిక పర్యవేక్షణ లో భాగంగా అగ్నిమాపక శాఖ వారు ప్రతి ఆరు నెలలకు ఒక సారి వచ్చి పరిశీలన చేసేవారు. అయితే గత ప్రభుత్వ హాయాంలో కనీస పర్యవేక్షణ కూడా చేయలేదని ఆరోపించారు. గ్రామాల్లో, పట్టణాల్లో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. కమిటీలో ఫైర్, రెవెన్యూ, పోలీస్, లేబర్, ఇండస్ట్రీస్ తదితర విభాగాల అధికారులతో ఒక కమిటీ ఏర్పాటు చేయాలని, కనీసం ప్రతి మూడు నెలలకు ఒక సారి సమీక్ష సమావేశాలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. పరిశ్రమల్లో తరుచూ అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయని, అవి కూడా జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. అలాగే ఉదాహరణకు విజయవాడ తీసుకుంటే నగరంలో ఎత్తైన భవనం ఎక్కడ ఉంది, ఎదైన ప్రమాదం జరిగితే తక్షణ సహాయం అందించే చర్యలపై అవగాహన కలిగిఉండాలని ఇప్పటికే అధికారులకు అదేశాలు ఇచ్చామన్నారు. అగ్నిమాపక శాఖలో పనిచేసే సిబ్బంది ప్రాణాలను పణంగా పెట్టి మరీ ప్రజల ఆస్తి, ప్రాణ నష్టం ఎక్కువగా జరగకుండ విధి నిర్వహణ చేస్తున్నారని, వారి సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ రాష్ట్ర స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# కిశోర బాలికల సమగ్రాభివృధికి పటిష్ట చర్యలు





విజయవాడ ఏప్రిల్ 22 మనం బ్యూరో మంగళవారం ఎన్టీఆర్ జిల్లా విజయవాడ గాంధీనగర్ సదరన్ గ్రాండ్ హోటల్ నందు ప్రిన్సిపల్ సెక్రటరీ, మహిళాభివృద్ధి. శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ,ఆంధ్రప్రదేశ్, గుంటూరు వారి ఆదేశాలననుసరించి మంగళవారం వేసవి సెలవులు సందర్భంగా కిశోరి బాలలకు ప్రత్యేకమైన క్యాలెండర్ ను రూపొందించి, కిశోరి వికాసం కార్యక్రమము పై అవగహన కలిగించుటకు గాను కొన్ని కార్యక్రమాలను నిర్వహించారు. ఎన్టీఆర్, కృష్ణా మరియు ఏలూరు జిల్లాలలోని మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ నందలి సి.డి.పి.ఓ లకు, నోడల్ ఆఫీసర్లకు జిల్లా బాలల పరిరక్షణాధికారులకు, వైద్య ఆరోగ్య శాఖ నందలి నోడల్ పర్సన్లకు , నోడల్ పర్సన్లకు ,గ్రామ వార్డు సచివాలయాల నోడల్ పర్సనలు, పోలీస్ డిపార్ట్మెంట్లకు ప్రాంతీయ వర్క్ షాప్ ను యూనిసెఫ్ వారి సహకారంతో జిల్లా స్త్రీ , శిశు సంక్షేమ, సాధికారత అధికారి, ఎన్టీఆర్ విజయవాడ వారి ఆధ్వర్యంలో సదరన్ గ్రాండ్ హోటల్ నందు ప్రాంతీయ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ ప్రాంతీయ వర్క్ షాప్ లో కిశోరి వికాసం కార్యక్రమము కొరకు ప్రత్యేకంగా రూపొందించిన క్యాలెండర్ ప్రకారము మే 2వ తేదీ నుండి జూన్ 10వ తేదీ వరకు కిశోరి బాలికలకు వేసవి సెలవులలో నిర్వహించవలసిన అవగాహనా కార్యక్రమాల గురించి కుమారి మేరీ జోన్స్, యూనిసెఫ్ టీం సభ్యులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. బాల్య వివాహములు, ఋతుక్రమ పరిశుభ్రత, బాలల హక్కులు, పోషణ, ఆరోగ్యము, లింగ సమానత్వము, విధ్య యొక్క ఆవశ్యకత, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు మొదలగు అంశముల గురించి చర్చించటమైనది. కిశోరి వికాసం కార్యక్రమము పై గ్రామస్థాయిలో నిర్వహించవలసిన కార్యక్రమాల ప్రణాళిక పై జిల్లాల వారీగా కార్యాచరణ వేదికను రూపొందించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథులు గా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్లు ఎం. శిరీష, మరియు బి.మనోరంజని, మహిళాభివృద్ధి ,శిశు సంక్షేమ శాఖ అడిషనల్ అధికారి ఎస్. నాగ శైలజ, ఎన్టీఆర్, కృష్ణా జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారత అధికార్లు డి. శ్రీలక్ష్మి, ఎం యన్ రాణి , ప్రోగ్రాం మేనేజర్లు కె కమల్ కుమార్, కుమారి నాగమల్లేశ్వరి, జిల్లా బాలల పరిరక్షణ అధికారులు యమ్. రాజేశ్వరరావు, సూర్య చక్ర వేణి, మధు, సాయిగీత, సీడీపీఓలు, వివిధ డిపార్ట్మెంట్ నోడల్ ఆఫీసర్స్ తదితరుల హాజరయ్యారు



## ఈనెల 23 నుండి , జగ్గంపేట లో

## జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ మెగా డీఎస్సీ ఉచిత కోచింగ్ ప్రారంభం

ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ.

జగ్గంపేట ఏప్రిల్ 21: మనంన్యూస్. జగ్గంపేట. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మెగా డీఎస్సీ ఫైల్ పై మొదటి సంతకం చేశారు. దీనికి అనుగుణంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశారని ఈ నోటిఫికేషన్ అనుసరించి జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న డీఎస్సీ ఉచిత క్లాసులు ఏప్రిల్ 23వ తేదీ బుధవారం ఉదయం 9 గంటల నుండి గోకవరం రోడ్డులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పక్కన ఉన్న కాపు కళ్యాణ మండపంలో తిరిగి కోచింగ్ క్లాసులు ప్రారంభిస్తున్నామని అన్నారు. జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన టేట్ కోచింగ్ లో క్వాలిఫై అయిన వారు నియోజవర్గంలో టెట్ కోచింగ్ లో క్వాలిఫై అయిన అభ్యర్థులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కోరారు. టెట్ కోచింగ్ క్లాస్ లో అభ్యర్థులందరూ కష్టపడి క్వాలిఫై అయ్యారో అదేవిధంగా మరింత పట్టుదలతో కోచింగ్ తీసుకుని16,437 ఉపాధ్యాయ ఉద్యోగాలలో అధిక శాతం మన నియోజకవర్గ నుండి ఉద్యోగాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు.